# మేషరాశి

## అశ్విని 1, 2, 3, 4 పాదములు, భరణి 1, 2, 3, 4 పాదములు, కృత్తిక 1 పాదము

ఈ రాశివారికి గురుడు సంవత్సరాది నుండి జూలై 14 వరకు 4వ స్థానములోసువర్ణమూర్తి , తదుపరి సంవత్సరమంతయు 5 వ స్థానములో తామ్రమూర్తి. శని సంవత్సర మంతయు 8 వ స్థానములో సువర్ణమూర్తి, రాహువు 6 వ స్థానములో కేతువు 12 వ ఇంట తామ్రమూర్తులు. జనవరి 29 నుండి రాహువు 5 ఇంట, కేతువు 11వ ఇంట సువర్ణమూర్తులుగా సంచరింతురు.

ఈ సంవత్సరము ఈ రాశివారికి గోచార ఫలితములు మిశ్రమముగా వున్నవి. సంవత్సర ప్రారంభమున ఈ రాశివారికి గురుబలము తక్కువగా ఉన్నను తదుపరి సంవత్సరము అంతయు బాగుగా ఉన్నది. చేయు వృత్తి, వ్యాపారములందు సంతోషదాయకముగా ఉండును, అష్టమ శని సంచారము వలన కొంత అనారోగ్య సూచన, వృత్తి, వ్యవహారాలలో వివాదాలకు దూరముగా ఉండుట మంచిది. ఆర్థిక వ్యవహారాలలో తగు జాగ్రత్త తీసుకోవాలి. వ్యక్తిగత విషయములలో ఇతరుల జోక్యము సహించకూడదు. ఎంతటి ఆప్తులైన కొన్ని విషయములను దాచుట మంచిది. ఈ సంవత్సర మంతయు శని సంచారము సరిగా లేకపోవుట వలన విద్యార్థులు ఎక్కువగా శ్రమించ వలసి వస్తుంది. మానసిక అశాంతి, తీవ్ర అలసట అనుకున్న పనులు సరియిన సమయములో పూర్తి కాక చికాకులు ఏర్పడుతాయి. వ్యాపారస్తులకు సంవత్సర ఉత్తరార్థమున కొంత లాభదాయకముగా వుంటుంది. సినీ, సాంకేతిక, క్రీడా రంగముల వారికి సంవత్సర ప్రారంభములో కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నను, తదుపరి ఆశించిన ఫలితాలను పొందుతారు. అధికారులకు పరీక్షా కాలముగా వుంటుంది. రాజకీయ నాయకులకు మిశ్రమ ఫలితాలు వుంటాయి. తిల, తైల, ఔషద వ్యాపారులకు మిశ్రమ ఫలితాలు, లాయర్లు, ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులకు, వైద్యరంగము వారికి శుభ సమయము. ఈ రాశివారు ఆది, బుధ, గురువార నియమములు పాటించ వలెను. వీలైనంత వరకు సోమవారము శివునికి రుద్రాభిషేకము, ప్రతి శనివారము శనీశ్వరునికి తిలాభిషేకము చేయించుట మంచిది. స్త్రీలు అమ్మవారి స్తోత్రములు పారాయణము చేయవలెను.

www.sakalapoojalu.com